## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

పత్రికా ప్రకటన తేది. 18.08.2018.

# మోటారు బైక్‌లను దొంగిలించిన ఐదుగురు నిందితుల అరెస్ట్

***నిందితుల వద్ద నుండి రూ.6.89 లక్షల విలువైన ఒక లారీ మరియు 5 మోటారు బైక్‌లు స్వాధీనం***

నగర పోలీస్ కమీషనర్ శ్రీ సి.హెచ్.ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో జరుగుతున్న దొంగతనాలు నియంత్రణ నిమిత్తం క్రైమ్ డి.సి.పి శ్రీమతి రాజకుమారి ఐపిఎస్ గారి పర్యవేక్షణలో సిసిఎస్ పోలీసులు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి, పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర నేరస్థులు, జైలు నుండి విడుదలైన నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తులు కదలికపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.18.08.2018న సిసిఎస్ పోలీసులు వాహనాలు తనిఖీలు చేస్తున్న సమయంలో అనుమానాస్పదంగా ఉన్న ఒక వ్యక్తిని (1) పటమట పోలీస్‌స్టేషన్ పరిధి ఎన్.టి.ఆర్ సర్కిల్ సమీపం వద్ద (2) మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధి రెడ్ సర్కిల్ వద్ద ఒక వ్యక్తిని మరియు (3) సత్యన్నారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధి మధురానగర్ వద్ద మరో వ్యక్తిని మరియు ఫుడ్ జంక్షన్ వద్ద మరో వ్యక్తిని మరియు (4) టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధి కుత్తూరు తాడేపల్లి సమీపంలో ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకోవడం జరిగింది. విచారణంలో ఐదుగురు వ్యక్తులు వేరువేరుగా నగరంలో పార్కింగ్ చేసిన లారీని మరియు మోటారు బైక్‌లను మారు తాళాలు ఉపయోగించి చోరీ చేసినట్లు వెల్లడి కావడంతో ఐదుగురు నిందితుల వద్ద నుండి సుమారు రూ.6.89 లక్షల విలువైన ఒక మున్సిఫల్ లారి మరియు 5 మోటారు బైక్‌లను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

1) పెనమలూరు, యనమలకుదురుకు చెందిన 19 సంIIల పాత నేరస్థుడు పాలిటెక్నిక్ పూర్తిచేసి నాడు గతంలో మోటారు బైక్ దొంగతనాలకు సంబంధించిన కేసుల్లో అరెస్ట్ అయి జైలుకు వెల్లడం జరిగింది. జైలు నుండి బయటకు వచ్చిన తరువాతన పాత నేరప్రవృత్తిని వదలకుండా తిరిగి మోటారు బైక్‌లను చోరీ చేసేందుకు ఉపక్రమించాడు. తనకు ఉన్నటువంటి చెడు వ్యసనాలకు సులబంగా డబ్బు సంపాదించేందుకు మోటారు బైక్‌లను దొంగిలించాలనుకున్నాడు. ఈ నేపథ్యంలో టూటౌన్ మరియు భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో పార్కింగ్ చేసిన రెండు మోటారు సైకిల్‌ను మారు తాళాలతో దొంగిలించడం జరిగింది.

2) పటమట పోలీస్‌స్టేషన్ పరిధి బల్లెంవారి వీధికి చెందిన 19 సంIIల నిందితుడు ఇంటర్ వరకు చదివి మానేసి ప్రస్తుతం కారు డ్రైవర్‌గా పనిచేస్తు మద్యం ఇతర చెడు వ్యసనాలు మరియు చెడు సహవాసాలకు అలవాటుపడిన నిందితుడు డబ్బు కోసం మోటారు బైక్‌ల దొంగతనాలను మార్గంగా ఎంచుకున్నాడు. ఈ క్రమంలో ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలో పార్కింగ్ చేసిన మోటారు బైక్‌ను చోరీ చేయడం జరిగింది.

**(మిగతాది తరువాత పేజీలో...)**

3) సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్ పరిధి డ్వార్నకల్ రోడ్డుకు చెందిన 19 సంIIల నిందితుడు ఇంటర్ వరకు చదివి మానేశాడు. ప్రస్తుతం కాళీగా తిరుగుతూ మద్యం ఇతర చెడు వ్యసనాలు మరియు చెడు సహవాసాలకు అలవాటుపడిన నిందితుడు తేలికగా డబ్బు సంపాదించడం కోసం మోటారు బైక్‌ల దొంగతనాలను మార్గంగా ఎంచుకున్నాడు. ఈ క్రమంలో కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలో బ్ర్యాండ్ ఫ్యాక్టరీ సమీపంలో పార్కింగ్ చేసిన మోటారు బైక్‌ను చోరీ చేయడం జరిగింది.

4) సత్యన్నారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధి హనుమాన్‌పేటకు చెందిన 23 సంIIల పాత నేరస్థుడు గతంలో మోటారు బైక్ దొంగతనాలకు సంబంధించిన కేసుల్లో అరెస్ట్ అయి జైలుకు వెల్లడం జరిగింది. జైలు నుండి బయటకు వచ్చిన తరువా తన పాత నేరప్రవృత్తిని వదలకుండా తిరిగి చోరీ చేసేందుకు ఉపక్రమించాడు. ఈ నేపథ్యంలో సత్యన్నారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో రైల్వేస్టేషన్ రోడ్డులో పార్క్ చేసిన మునిసిఫల్ కాటా టిప్పర్ లారీని మారు తాళాలతో దొంగిలించడం జరిగింది.

5) వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధి రామమందిరం, పూలబావి వీధికి చెందిన 35 సంIIల నిందితుడు 7వ తరగతి వరకు చదివి మానేశాడు. ప్రస్తుతం కాళీగా తిరుగుతూ మద్యం ఇతర చెడు వ్యసనాలు మరియు చెడు సహవాసాలకు అలవాటుపడిన నిందితుడు తేలికగా డబ్బు సంపాదించడం కోసం మోటారు బైక్‌ల దొంగతనాలను మార్గంగా ఎంచుకున్నాడు. ఈ క్రమంలో భబానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో విధ్యాధరపురం విజేతా స్మార్ట్ స్కూల్ ఎదురుగా పార్కింగ్ చేసిన మోటారు బైక్‌ను చోరీ చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో సిసిఎస్ పోలీసులు వాహనాల తనిఖీలు చేస్తున్న సమయంలో వివిద ప్రాంతాలలో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి సుమారు రూ.6.89 లక్షల విలువైన ఒక మునిసిఫల్ కాటా టిప్పర్ లారీని మరియు ఐదు మోటారు బైక్‌లను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--xx--